



# కుక్క బ్రతుకు

–బండారు లక్ష్మి

"**తొందరగా** పెళ్ళయి, పిల్ల పాపలతో సుఖంగా వర్థిల్లు, తల్లీ!" సమర్త చాపమీదే ఊహాల పల్లకి ఎక్కించింది అమ్మమ్మ.

"చదివిన చదువు చాల్లే మొగుడి కింత వండి పెట్టుకోవడానికి. నువ్వేం ఉద్యోగాలు చెయ్యాలా వూళ్ళేలాలా?" అంటూ ఒడి మానిపించింది ఇంకో పెద్దమ్మ.

తెలుగు దేశంలోని పల్లెటూరు.

ఐదుగురాడ పిల్లలలో ముగ్గురికి పెళ్ళి చేసి, చదరి చిరిగి విసినికర్రంతయిన సామాన్య సంసారం. ఆ సామాన్య సంసారంలో అతి సాధారణ మయిన ఆడపిల్ల శ్యామల.

పద్నాలుగేళ్ళకే తల్లి చేతి క్రిందికి వెళ్ళి పోయింది.

ఆఫీసులో నాలుగు ఫైళ్ళు ఇక్కణ్నించి అక్కడికి అందిస్తే నాలుగయిదు వందల జీతం.

రాజమ్మకు కీళ్ళ నొప్పులు —

కూర్చున్న చోటికి అన్నీ అందించాలి.

వెట్టి చాకిరీ — దివాళ్ళే జీతం.

శ్యామలను చూస్తే రాజమ్మకు ఏమిటో తన మీద తనకే విసుగు.

ఛీ! మొగడి కసలు బుద్ధిలేదు.

బుద్ధి లేక ఏదో చేశాడనుకో.

అంతట్లోనే ఇతఈ ఆడసంత పుట్టుకు వచ్చె య్యాలో? పోనీ పుట్టుకు వచ్చారనుకో — దగ్గర సంబంధాలేమైనా ఉన్నాయా? అంటే అదీ లేదు.

ఒక్కో దానికీ పెళ్ళి చేసి పంపేటప్పటికి తాడు తెగిపోతూంది.

రోడ్డు మీద కుర్రాళ్ళు ఎవరైనా ఇంటికేసి చూస్తే చిరాకు. ఈ పిల్ల ఏమో తోచనప్పుడు కిటికీలోంచి రోడ్డు మీదికి చూస్తే వసే ఒళ్ళు మంట.

"సంసారుల పిల్లలకు అలాటి చూపులు పనికి రావు. ఇలాగ వచ్చి బియ్యం ఏరు."

అంతకంటే బాగా మాట్లాడేది కాదు రాజమ్మ. ఆఖరి పిల్ల పిన్నమ్మ దగ్గర ఉంది.

పదహారు వెళుతూండగా పెద్ద అల్లుడి తరపు నుంచి ఒక సంబంధం వచ్చింది.

పిల్లను చూడ్డానికి పెళ్ళి కొడుకుతో బాటు నలుగురూ వచ్చారు.

పెళ్ళికొడుకు పిల్లను చూశాడు.

చామన చాయరంగు. బక్క పలచగా ఉంది.

మొకంలో కళ ఉంది అనుకున్నాడు.

ఇంకాస్త ఎర్రగా, ఇంకొంచెం ఒళ్ళుగా ఉంటే బాగుండు ననిపించింది.

అయినా నచ్చిందనే అ న్నాడు.

శ్యామల పెళ్ళి కొడుకును ఒంచుకున్న బుర్రతోనే వోరగా చూసింది.

పొడుగ్గా — బలంగా లేడు.

గిరిజాలజుట్టూ— ఒత్తైన మీసం లేవు.

పొట్టిగా సన్నగా ఉన్నాడు.

చేతిలో చుట్టలేదుగానీ కాల్చే అలవాటుండవచ్చు.

ఎండలో తిరగడం అలవాటేమో టీ కాసుకొనే గిన్నెలో మాడులా ఉన్నాడు.

శ్యామల "నచ్చలేదు" అనలేదు.

అయినా సంబంధం కుదరలేదు.

చుట్టాలు వెళ్ళిపోయాక చుట్టూ చేరిన ఆడం గులతో రాజమ్మ చెప్పిన కారణం ఇది. కుర్రాడికి చిన్న బట్టల కొట్టుందట.

రాజమండ్రి నించి బట్టలు తెచ్చి మూటాల్లోళ్ళకి వేస్తాడట.

లాభ మెంతొస్తాది.

ఇచ్చిన కట్నం మిచ్చి బట్ట లమ్ముకునే వోడి కెందు కివ్వడం.

ఏదో చిన్నదో పెద్దదో వుజ్జోగ మయితే సుక వుంది. ఆడంగులు రాజమ్మకి అనుకూలంగా వోటేసి వెళ్ళిపోయారు.

అసలు కారణం ఐదువేల కట్నం అడిగారట. ఐదువే లిప్పు డేక్కడున్నాయ్.

అమ్మగా మిగిలిన రెండెకరాల మీద పంట భుక్తి గడవడానికే చాలీ చాలడం.

కట్నం ఎక్కణ్ణించి తేవడం?

ఏదో గంతకు తగిన బొంతని ఒ: వెయ్యో, రెండు వేలో చూసి ముడివేసెయ్యాలి.

ఇంకో ఎకరం అమ్మేస్తే ముసలి కాలంలో తినడానికి తిండి ఉండదు.

మొదటి కూతురు పెళ్ళికి రాజమ్మ మొగుడు ఇలాగ ఆలోచించలేదు.

"రెండు వేలు ఎక్కువన్నా పిల్ల సుఖపడాలి. మంచి సంబంధం చూడు, బావా" అన్నాడు.

రెండవ పిల్లకు అడిగిన కట్నంలోనే లాంఛ నాలు కూడా సరిపెట్టాడు.

మూడవ పిల్లకు కాళ్ళాగాయి. లాంఛనాలు ఆనవాయితీ లేదన్నాడు.

నాలుగవ పిల్ల శ్యామల.

రోజులు బాగు పడలే? కట్నం లేకుండా ఎవరయినా చేసుకోక పోతారా?

రెండవ సంబంధమయినా బాధ లేదు.

అయినా ఇప్పుడంత గాభరా ఏముంది పెళ్ళికి? దీనికి పెళ్ళి చేసి పంపిస్తే ఇంట్లో రాజమ్మకు ఆసరా ఎవరు?

రామస్వామి ఆలోచన లిలా ఉన్నాయి.

రోజులు గడిచిపోతున్నాయి.

సంవత్సరాలు దొర్లిపోతున్నాయి.

దొర్లి ఎక్కడికీ పోవడం లేదు.

ఒంటి మీదికి వచ్చేస్తున్నాయి.

వయసు వస్తే వంకర కాళ్ళు తిన్నబడ తాయట.

పదహారేళ్ళ బక్క పలచటి పిల్ల ఇరవయ్యేళ్ళ నవ యువతిగా తయారయింది.

వృధా అయిపోయిన నాలుగేళ్ళ యవ్వనం శ్యామల మీద పగతీర్చుకుంటూంది.

రాజమ్మకు వంట పని లోనించి పూర్తిగా విముక్తి లభించింది.

పగలంతా పని చేసి అలిసిపోయినా, నిద్రాదేవికి శ్యామల మీద శీత కన్ను.

ఈ మధ్యలో ఒకటి రెండు సంబంధాలు వచ్చినా రాజమ్మ నిర్లక్ష్యమూ, రామస్వామి అశ్రద్ధా ఆ సంబంధాల్ని కుదరనివ్వలేదు.

"సిద్దెలో నూనె లేనిది విద్యలేం పడతాం?" అంది రాజమ్మ.

పాప బడిలోకి వెళ్ళాక అప్పుడు ఇంకో బాబు.

అంతేచాలు.

పాపకు ఇరవయ్యేళ్ళు రాకుండానే పెళ్ళి చేసెయ్యాలి.

కుక్కపిల్ల ముద్దుగా ఉంది.

అరచేతితో నిమురుతూంటే ఒడిలో ఒదిగి పడుకుంది వెచ్చగా, హాయిగా.

తన తలను అలా నిమురుతూంటే.

అతని రొమ్ము మీద తల ఆనించి . . .

ఎప్పటికో తన బతుకులో వసంతం!


తన తోటి వాళ్ళందరికీ పెళ్ళిళ్ళయిపోయాయి.

చంటిపిల్లల్ని ఎత్తుకొని కూడా వెళ్ళారు.

మోడులా ఉన్న తన వైపు స్నేహితురాళ్ళు చూసే జాలి చూపులు.

ఎప్పుడయినా బయట కనపిస్తే తినేసేలా చూసే మగవాళ్ళ ఆకలి చూపులు.

బందిఖానా లాంటి ఇల్లు.




శ్యామలకు ఒళ్ళు మండింది.

"కనేటప్పుడు తెలియదా సిద్దెలో నూనె చాలదని?" — గొంతెత్తి అరుద్దామని పించింది.

పళ్ళ బిగువున కోపం ఆపుకుంది.

ఛీ! తన బ్రతుక్కి అన్నీ ఆపుకోవడమే. ఏడుపు వచ్చింది. పుల్లల సావిట్లోకి వెళ్ళిపోయింది.

అక్కడ కుక్క పిల్లల్ని పెట్టింది.

నాలుగు పిల్లలు బొద్దుగా, ముద్దుగా ఉన్నాయి.

తెల్లటి పిల్లను చేతిలోకి తీసుకుంది.

బుగ్గల మీది కన్నీటిని తుడుచుకుంది.

తనకు పెళ్ళయితే ఇంతమందిని అసలు కన కూడదు.

ఒక్క పాప — బంగారు తల్లి — దాని కయిదేళ్ళు వచ్చేవరకూ ముద్దుగా పెంచాలి.

ఆ ఆలా, పద్యాలూ అన్నీ తనే నేర్పి అప్పుడు బడిలోకి పంపించాలి.

భగవంతుడా? ఇదేనా జీవితం అంటే?

కుక్కపిల్ల కుయ్! కుయ్! మంది.

ఛ! వెధవ గొడవ. తను ఎంత తప్పించు కుందామన్నా ఈ ఆలోచనలు వదలడం లేదు.

శ్యామల నిట్టూర్చి అక్కడి నించి వచ్చింది.

శ్యామలకు ఆ కుక్క పిల్ల అంటే అభి మానం.

శ్యామలను చూస్తే అది తోక ఆడిస్తూ ఒడిలోకి వచ్చేస్తుంది.

పాలు పోస్తే తాగేసి శ్యామల ఒళ్ళోకి ఎక్కి పడుకుంటుంది.

అలాగ, ఆ కుక్క పిల్ల శ్యామల చూస్తుండ గానే ఎదిగిపోయింది.

ఎదురింటి డాబా మీద పెంకుల గది లేచింది.

ఆరోజు మధ్యాహ్నం పని అయిపోయింది.

రాజమ్మ అన్నం తిని కూటి కునుకు

తేస్తూంది.

మొహం కడుక్కొని బొట్టు పెట్టుకొని కుక్కను ఆడిస్తూ కటకటాల్లోకి వచ్చింది శ్యామల.

కటకటాల అవతల వూరకుక్క. జానీని చూసి గుర్— గుర్ — మంది.

శ్యామల చేతిలోని జానీ చటుక్కున క్రిందికి జారింది.

వూరకుక్క కోసం చిన్నగా మొరుగుతూ కళ పెళా తిరిగింది. కటకటాల పూచలను గోకింది.

వాటి భాష శ్యామలకు అర్థం కాకపోయినా కటకటాలకు చెరో వైపు ఉండి ఒక దాని మీద ఒకటి ఇష్టాన్ని ప్రకటించు కుంటున్నాయని తెలిసింది.

"ఛీ. ఛీ!" వూర కుక్కను కసిరింది శ్యామల.

చిన్న దగ్గు వినిపించింది.

శ్యామల తల ఎత్తి చూసింది.

మేడ మీది గది కిటికీలోంచి 'అతను' చూస్తున్నాడు. అతను పంచాయతీ ఆఫీసులో ఉద్యోగి అట.

ఆ గదిలో అద్దెకు దిగి వారంరోజు లయింది.

ఆఫీసు నుంచి వచ్చిన దగ్గరిన్నించి శ్యామల ఎప్పుడు చూసినా అత నక్కడే ఉంటాడు.

శ్యామలకు అత నలా చూడడం ఇష్టం ఉండదు.

అయినా, స్నానం చేసి ఉతికిన చీర కట్టుకోగానే ఏదో పని కల్పించుకొని ఒకసారి కటకటాల్లోకి వస్తుంది. క్రీగంట కిటికీ వైపు చూస్తుంది.

అతను చూపు మరల్చడు. చిరునవ్వు నవ్వుతాడు. శ్యామల గుండెలో ఏదో భయం. ఏదో అలజడి. గబగబా లోపలికి వచ్చేస్తుంది.

ఇంకా అతనివైపు చూడాలనిపిస్తుంది.

ఇంకో పావుగంట పోయాక వెళ్ళిచూస్తే ఇంకా అక్కడే ఉంటాడు.

జానీ రోడ్డుమీద కుక్కను చూసి వెర్రిగా తిరుగుతూంది. విసుగు వచ్చి లోనికి తీసుకుపోయి గొలుసుతో కట్టేసింది. కట్టేస్తే అరుపులు. వదిలితే ఇల్లంతా ఎదర కాళ్ళతో తవ్వేసి నానా గొడవ చేసేస్తూంది.

తిండికూడా సరిగా తినడం లేదు.

మరునాడు మధ్యాహ్నం జానీ గొడవ తారాస్థాయి చేరుకుంది. బంగారంలాంటి గుమ్మం తెర చింపేసింది. దాని అరుపులకు రాజమ్మకు చిరాకు కలుగుతుంది.

"ఒకసారి తలుపుతీసి బయటికి పోనియ్యవే. అది ఎదకొచ్చింది."

"మరి, అది వూర కుక్క" సగం సిగ్గుతో సంకోచంగా అడిగింది శ్యామల.

"ఏదో ఒకటి. ఇప్పుడు దీనికోసం జాతికుక్క నెక్కడ తేను?!"

శ్యామల కటకటాల తలుపు తెరిచింది.

జానీ గుబుక్కున బయటికి గెంతేసింది.

అతను కిటికీలోంచి చూస్తున్నాడు.

జానీ, ఊరకుక్క చెంగాలం ఆడుతున్నాయి.

శ్యామల గొంతులోంచి అనుకోకుండా ఒక నిట్టూర్పు బయటికి వచ్చింది.

అతని చూపులకు భయం లాంటిది వేసింది.

చటుక్కున లోనికి వచ్చేసింది.

నిన్న మొన్నటి పిల్ల, తన చేతుల్లో పెరిగి ఒళ్ళో నిద్రపోయిన జానీ —

తన ఎదురుగానే సాధించి మరీ తన కోరికను వెల్లడించింది.

హఠంచేసి వీధి కుక్కతో జత కలిపింది. కాని, తను—

చ! కుక్కా, తనూ సమానమా — కోరికలు సమానమే కాని? గదిలోకి వెళ్ళి మంచం మీద పడుకుంది. గుండెలో ఏదో ఆవేదన. కుక్కగా పుట్టినా బాగుండు, తన కన్నవారికీ సమస్యలు లేక పోవును.

భగవాన్! నన్ను కుక్కగా నన్నా పుట్టించలేక పోయావా? ఆ మాట ఎన్నిసార్లు అనుకుందో! కన్నీటిలో దిండు తడిసిపోయింది.

తడిసిన దిండు శ్యామలను జోకొట్టి, నిద్రలోకి లాక్కుంది.

శ్యామల లేచే ... జానీ మంచం దగ్గరికి తోక ఆడిస్తూ వచ్చిం...

ఎందుకనో దాన్ని ముద్దుచెయ్యాలనిపించలేదు. లేచివచ్చి వీధి వాకిలికి ఎదురుగా లోపల వరండాలో స్తంభానికి ఆనుకొని కూర్చుంది.

ఒళ్ళంతా భారంగా ఉన్నట్టనిపించి అలాగే కూర్చుంది, విచ్చిన చంద్రకాంతల్ని చూస్తూ.

చూడడానికి ఆ వూర్లో సినిమా కూడా లేదు.

కటకటాల చప్పుడయింది.

అటు చూసింది శ్యామల.

బుచ్చికొడుకు —ఏడేళ్ళవాడు— చెడ్డీ ఎగదీసు

# నీ కోసం చాచుకునే చెయ్యి

**క్షణ క్షణానికి** కళ్ళు మూసి తెరిచే
రోడ్డు మీది ట్యూబ్‌లైట్ వీధి వెలుగుల్లో
తారు అరిగి, కంకర ఉబికి
గతుకులన్నీ కుళ్ళి లోతుగా చూస్తున్న దారిలో
శిథిల మవుతున్న స్నేహాభిమానాలు
సొంతం చుట్టూ
అవసరాల పరిసరాల వెంబడి
క్రమంగా గత్యంతరం లేని గానుగెద్దులా తిరుగుతున్నప్పుడు
ఎక్కడో అక్కడ ఎప్పుడో అప్పుడు
కళ్ళ గంతలను తొలగించుకుని
బెంబేలు పడే గుండె లోయల్లో ప్రతిధ్వనించి
ఇచ్చి పుచ్చుకునే సరిహద్దులను దాటి
స్వచ్ఛమైన స్నేహానికి ప్రతిఫలం
స్వచ్ఛందంగా ప్రతిస్పందించే ఎద లోపలి తంత్రులు
పెరిగే వయసు—మొద్దుబారే మనసు
తాను తన కుటుంబం ఆస్తి పరిమితుల్లో
బాధ్యతల రోజు వారి డబ్బు సమస్యల ముళ్ళ మధ్య
రోజు కింత రక్తం కక్కే గుండె
పైకి నవ్వినా—ధైర్యం చూపినా
రోజు వారి జీవితంలో
ఎక్కడో ఓడిపోతున్నట్టు తెలుస్తూనే ఉంటుంది.
తనలో తాను జరిపే పోరాటంలో
సొంతాన్ని గెలిచే సంఘర్షణలో
తన చుట్టూ మరి కొంద రున్నారనే స్పృహలో
తన కోసం చాచుకునే చెయ్యి ఉందనే ఆశలో
చేయవలసిన ఎంతో త్యాగంలో
కొంతైనా తన వంతుగా పంచుకునే
సామాజిక బాధ్యతలో
రోడ్ల గతుకులు పూడ్చుకుంటాయి
మనస్సు లోని నియాన్ లైట్లు నిజంగానే
విరబూస్తాయి వెన్నెలను!

**- నిఖిల్**

కుంటూ వచ్చాడు.

వాడు బెదురుగా ఇటూ అటూ చూసి ఎవరూ లేరని నిర్ధారణ అయ్యాక —

జేబులోంచి చిన్న చీటీ తీసి శ్యామల ఒడిలో పడేసి గప్‌చిప్‌గా వచ్చినంత వేగంగా బయటికి వెళ్ళి పోయాడు.

జరిగిన దానికి శ్యామల ముందు తెల్లబోయింది. గుండె దడదడలాడింది.

చిరు చెమటలు పట్టాయి.

రాజమ్మలేదు. పక్క ఇంటావిడ అరిసెలు వండు తుంటూంది. రాజమ్మను సాయం తీసుకువెళ్ళింది.

రెండు నిమిషాలు పోయాక అటూ ఇటూ చూసి కాగితం విప్పింది.

నాలుగే వాక్యాలు. గుండ్రంగా వ్రాసిఉన్నాయి. చదివింది.

"లైటు ఆర్పేసి, తలుపుతీసి ఉంచుతాను, ఒక్క సారి రా. నీతో చాలా విషయాలు మాట్లాడాలి. తప్పకుండా వస్తావుగా?"

నాలుగ సార్లు చదివింది.

ఇంకా మాట్లాడితే అతని కంటే కుక్కే నయం. అది నటించదు.

ఘనకార్యం చేశానని స్నేహితులతో చెప్పుకోదు— కనీసం.

పొయ్యికి ఎదురుగా కూర్చుని వంట చేసింది.

కుప్పనూర్పులు. పొలానికి ముంత పంపించింది తండ్రికి.

రాజమ్మ అరిసెల పెనం దగ్గిర అలిసి పోయిం దేమో ఎనిమిదింటికే గురక మొదలెట్టింది.

శ్యామల డాబా గది వైపు చూసింది.

లైటు లేదు.

వీధి వైపు చూసింది. జన సంచారం లేదు.

కటకటాల తలుపు మీద చేయేవేసి నిల బడింది చీకట్లో.

రోడ్డుమీద మసక వెన్నెల.

శ్యామల మనసులోని ఆలోచన ఒకటే.

ఒకసారి వెళ్ళితే — వెళ్ళితే — వెళ్ళితే ఏమిటి — శరీరంలోని ప్రతి అణువూ కోర్కెను చీకట్లోకి నెక్కడానికి ప్రయత్నిస్తూంది.

అయినా ఆ కుక్కలు వూరుకోవడం లేదు.

'శ్యామలా!' ఎవరో తట్టి పిలిచి నట్టయింది.

ఇల్లు దాటిన ఆడదానికీ, ఆ గజ్జి కుక్కకూ తేడా ఏమీ లేదు.

మీ జానీ పొరపాటు చేసినా — ఇంటో పెట్టుకున్నారు కాబట్టి మామూలుగా ఉంది.

ఆదే ఆడదయితే — గుమ్మం దాటిన దాన్ని మళ్ళీ ఇంట్లోకి రానిస్తారా?

అమ్మో! సంఘంలో పరువు? ఇంకేమైనా ఉందా? బయటికి తరిమెయ్యాలి.

వూర కుక్కల్లాంటి మగవాళ్ళు దాన్ని గజ్జి కుక్కని చేస్తే కాని వదలరు.

ఇంట్లో వాళ్ళు రానివ్వనప్పుడు బయటి వాళ్ళకా జాలి? పిచ్చి తల్లీ! ప్రపంచంలో జాలి అన్నది ఎక్కడా లేదమ్మా. దాని కోసం వెదక్కు.

గజ్జి కుక్క మీద రాళ్ళు విసిరే సంస్కారం మనది.



ఫోటో — ఎల్. ఆర్. గ్రోవర్

అతని సాహసానికి ఆశ్చర్యపోయింది.

ఎందుకు రమ్మన్నాడో, ఏం చెపుతాడో! తనతో మాట్లాడే విషయాలు ఏముంటాయి?

ఉత్తరం పొయ్యిలో పడేసింది.

ఒకసారి వెళితేనో?

నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు చాలా అందంగా ఉన్నావు. నీ కిష్టమయితే పెళ్ళిచేసుకుంటాననటాడా? అలాగంటే తనెంత అదృష్టవంతురాలు!

శ్యామల హృదయాన్ని జ్ఞానం హెచ్చరించింది. పిచ్చిదానా! ప్రేమా, పెళ్ళీ అనేవాడైతే ఈ దొంగ వేషాలన్నీ ఎందుకు? చక్కగా ఇంటికి వచ్చి మీ నాన్నతోనూ, నీతోనూ నిర్భయంగా మాట్లాడి వెళ్ళును.

నిజమే. అతను 'తన' కోసం పిలుస్తున్నాడు.

ఛీ! వెళ్ళకూడదు.

ఆ వూర కుక్క ఏం చేసింది?

జానీ లొంగే వరకూ కటకటాల పట్టుకొని గోకింది. అమాయకంగా జానీ లొంగి పోయింది.

దాని పబ్బం గడుపుకొని అది వెళ్ళిపోయింది. వూరకుక్కకూ, అతనికీ తేడా ఏం లేదు.

తీర్చుకోమని ప్రోత్సహిస్తుంది.

పెళ్ళి కాకుండా కోర్కెలు తీర్చుకోవడం తప్పని మనసు చెప్పింది.

పిచ్చిదానా! నీ కింకా పెళ్ళి అవుతుందనే ఆశ పడుతున్నావా?

కట్నం లేకుండా పెళ్ళికొడుకు వస్తే కాని నీకు పెళ్ళి చెయ్యడు మీ నాన్న.

అది ఈ కాలంలో సంభవమేనా?

అందుకే నీకు పెళ్ళి అసంభవం.

నువ్వలా కన్యగా ఉండిపోవలసిందే.

ఇంకెంత? ఇంకో ఐదారేళ్ళలో నీ యువ్వన సంపద హరించుకుపోతుంది.

అప్పుడు బాధపడి ఏం లాభం —

నా యువ్వన మంతా వృథా అయిపోయిందేనని? ఇప్పుడే అనుభవించు.

అతని వెచ్చని కౌగిలిలో నీ కోర్కెలు తీర్చుకో.

శ్యామల తలుపు మీద చేయి వేసి తీయబోయింది.

కుక్కలు గట్టిగా అరుస్తూ వచ్చాయి, గజ్జి కుక్కను తరుముతూ.

ఉలిక్కిపడింది శ్యామల.

గజ్జి కుక్క హృదయ విదారకంగా అరుస్తూ కుక్కలేం చేశాయో — గజ్జికుక్క ఆర నాదం చేసింది.

శ్యామల ఎదలో ఆ అరుపు శల్యంలా నాటు కుంది. తలుపుకి తాళంపెట్టి లోపలికి వచ్చే సింది.

మంచం మీద పడుకుంది.

అతనూ, గజ్జి కుక్కా — మనః ఫలకాన్ని వదలడం లేదు. తిరగట్లో వేసిన బియ్యంలా నలుగుతూంది శ్యామల మనసు.

నీ జీవితం తీరని కోర్కెలతో తీర్చుకోవాలనే తపనతో, తీర్చుకోలేని అశక్తతతో అలా అలా కుళ్ళి కుళ్ళి క్రుశించ వలసిందే. నీ జీవితం అంతే.

అంతే. శ్యామల హృదయంలో సముద్రపు ఘోష.

అలవాటు ప్రకారం తెల్లవారు జామున నూతి దగ్గరికి వచ్చి నూతిలో చేద వేసింది రాజమ్మ.

చేదకు ఏదో బరువుగా తగిలింది.

కీడు శంకించిన రాజమ్మ మాతృ హృదయపు లోతుల్లో నుంచి —

"అమ్మా! శ్యామలా!" అన్న హృదయ విదారక మైన అరుపు లోకాన్ని లేపుతూ దిక్కులు పిక్క టిల్లేలా బయటికి వచ్చింది. ★